'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎరీక్షన్ బాబు

విశాలాంధ్ర-విశాలాంధ్ర : 2026 విశాలాంధ్ర క్యాలెండర్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ఆవిష్కరించారు. గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శనగ నారాయణ రెడ్డి, చిట్యాల వెంగళరెడ్డి, కందుల మల్లిఖార్జునరెడ్డి, మేడికొండ లక్ష్మి నారాయణ, విశాలాంధ్ర విలేకరులు పిడికిటి వెంకటనారాయణ, గోపవరపు గురునాధం, శేషారావు, పుల్లారావు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, మార్కాపురం జిల్లాలు

పాఠకులకు 'విశాలాంధ్ర' సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామంలో విశాలాంధ్ర పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను యర్రద్ల సుబ్బమ్మ, సుబ్బారెడ్డిసేవా ట్రస్ట్ అధినేత ఎర్రద్ల అనంతరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలకు పైగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి నేటి వరకు విశాలాంధ్ర పత్రిక పాఠకులతో చేస్తున్న సేవలు ఎనలేనిదని అన్నారు. విశిష్ట వార్తలు, అంతర్జాతీయ వార్తలు, పరీక్ష ఫలితాలు తెలియాలంటే అప్పట్లో విశాలాంధ్ర దినపత్రిక చూసే వాళ్ళమని అన్నారు. విశాలాంధ్ర పాఠకులకు, ప్రజలకు, విలేకరులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడి వెంకటేశ్వర రెడ్డి, పేరం సుబ్బారెడ్డి, మూరక వెంకటేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తిరుపతి రెడ్డి, నాగ సుబ్బయ్య, బలరామిరెడ్డి, ఆదిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బిజ్జా సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన పెద్దదోర్నలోని పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్ చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే మండలంలోని యువకులు, రాజకీయ నాయకులు, పిల్లలు ,పెద్దలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఎరీక్షన్ బాబు ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : ఎర్రగొండపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరీ ఎరీక్షన్ బాబు, దోర్నాల మండల టిడిపి నాయకులు విశాలాంధ్ర క్యాలెండర్ 2026 నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండరును ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ షేక్ మాబు సాహెబ్, లీగల్ రాష్ట్ర కార్యదర్శి వల్లపునేని కాశయ్య, దొడ్డ శేషాద్రి, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, చంటి, పొందుగుల రామిరెడ్డి,షేక్ జిలాని, షేక్ మంజూరు భాష, మండల టిడిపి నాయకులు, విశాలాంధ్ర పాఠకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఏపీ పీఎఫ్ 2026 క్యాలెండరు, డైరీని ఎంఈఓ 2 బరిగ నరసింహారావు రేగడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రామాంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కే తిరుమల, రాష్ట్ర కౌన్సిలర్ కే శ్రీనివాసరావు మండల బాధ్యులు తాళ్లూరిరి నరసింహారావు మంచికల కోటేశ్వరరావు యోగి రాములు ఎంవి నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం మండల ప్రజలు నాయకులు, కార్యకర్తలుఅధికారులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి టిడిపి శ్రేణులు అధికారులు మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలపగా, మార్కాపురంలోని మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు జంకె వెంకటరెడ్డి పొదిలిలోని ఉడుముల శ్రీనివాసులు రెడ్డిలకు వైసిపి నాయకులు కార్యకర్తలు అధికారులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, హిందూ ముస్లిం సోదరులు వారి ఇష్ట దైవాలను వేడుకున్నారు 2026 సంవత్సరము అంతా మంచి జరగాలని కోరుకున్నారు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకొని వారి సంతోషాన్ని పంచుకున్నారు.

పొన్నలూరు ఎస్సైగా పి.సత్యనారాయణ

విశాలాంధ్ర-పొన్నలూరు : పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా పి.సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు, అసాంఘిక కార్యక్రమాలు జూదం ,అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై కే.అనుక్ పామూరు పోలీస్ స్టేషన్ బదిలీపై వెళ్లారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

- ప్రజా ప్రతినిధులు, అధికారులు, కలెక్టర్ కార్యాలయం వద్ద కిక్కిరిసన జనం
- బొకేలు, స్వీట్లతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ఇటు ఒంగోలు అటు మార్కాపురంలోను మిన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర - ఒంగోలు బ్యూరో, ఒంగోలు :

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద ఆయా పార్టీల నాయకులు ఉదయం నుండే వారి నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. ఇటు జిల్లా కలెక్టర్, ఎస్‌పి కార్యాలయాల వద్ద కూడా అధికారులు అనధికారులు ఎస్పిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ రాజాబాబును, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరోపక్క కూటమి ప్రభుత్వం మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలను కలిపి మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం, 31వ తేదీ నుంచి పరిపాలన ప్రారంభించిన నేపథ్యంలో ఆయా ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కాపురంలో ఉన్న జిల్లా ఎస్‌పి, కలెక్టర్ కార్యాలయాలల్లో ఆయా నియోజకవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అధికారులను కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యేల ఇంటి వద్ద అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2025లో నెమరువేసుకుంటూ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధి బాగా జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రకటన చేశారు. యువతీ యువకులు నూతన సంవత్సర వేడుకలు రెండు జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. స్వీట్లు, బొకేల షాపులు జనాలతో కిక్కిరిసాయి. నగరంలో ట్రాఫిక్ సమస్యతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఎక్కడికక్కడ నూతన సంవత్సర వేడుకలు జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి.

ఒంగోలులో....

జిల్లా కేంద్రమైన ఒంగోలులో నూతన సంవత్సర వేడుకలు భారీ ఎత్తున జరిగాయి. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో అభిమానుల నడుమ నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏంటి మాగుంట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానుల నడుమ ఎమ్మెల్యే దామచర్ల కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్లకు పలువురు నాయకులు,కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను పూల బొకేలతో, దండలతో ఘనంగా సత్కరించారు. ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో నగర మేయర్ గంగాడ సుజాత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, మునిసిపల్ కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో, ఓడ కార్యాలయంలో ఓడ చైర్మెన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో కేకును, రియాజ్, రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ జిల్లా నాయకులు కంది రవిశంకర్లు కట్ చేశారు. కార్యకర్తలకు, నాయకులకు, వీర మహిళలకు, జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ ఒంగోలు నియోజకవర్గం ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు, ఒంగోలు పార్లమెంట్ నియోజక వర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కటారి శంకర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో కలెక్టర్ దంపతులు కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ దంపతులకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఊహాగానాలకు తెరతీసిన యువనేత 'యాదాల'

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను కలిసి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణ ఉపసర్పంచ్, యువ నేత యాదాల వెంకట సాయి కిరణ్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతారన్న ఊహాగాన ప్రచారాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో నిజమని తేలింది. గత కొంతకాలంగా వైసిపికి దూరంగా ఉంటూ కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డికి ఫోన్ టచ్‌లో వెంకట సాయి కిరణ్ ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీలోకి సాయి కిరణ్ రాకను కొందరు వ్యతిరేకించినప్పటికీ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కొత్తవారిని ఆహ్వానించాలని ఉగ్ర నరసింహారెడ్డి సర్ది చెప్పినట్లు తెలిసింది.

మారం వెంకారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర- చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని హ్యాట్రిక్ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి ఇంట్లో మారం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారం వెంకారెడ్డి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ కొత్త క్యాలెండర్ను విడుదల చేశారు. మారం వెంకారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ కలిసి రావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, డాక్టర్ చింతగింజల అశోక్, పాటిబండ్ల గంగాధర్, మారం యూత్ ఫోర్స్ అధ్యక్షులు బడే దశరధ రామిరెడ్డి, దండు మధుసూదన్, బాదం భాస్కర్ రెడ్డి, కుంజుల ప్రతాపరెడ్డి, మారం అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంఛార్జి డీఆర్వోగా ఓబులేసు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని తర్లుపాడు రోడ్డు గల ఆర్ అండ్ ఆర్ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఇంచార్జి డిఆర్‌ఓగా చిన్న ఓబులేష్ నూతన సంవత్సర సందర్భంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సుంకేసుల వెలిగొండ నిర్వాసితులు కలిసి తమ సమస్యని పరిష్కరించ వలసిందిగా కోరారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పేర్లు కూడా మార్కాపురం జిల్లాగా మార్చవలసిందిగా కలెక్టర్ రాజబాబు అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి వచ్చే డిసెంబర్‌కు జిల్లా ప్రజలకు అందిస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా వాసులకి తమ సమస్యలు పరిష్కరించుటకు జిల్లా యంత్రాంగం అంతా కూడా సిద్ధం చేశారని జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ డివిఎస్ నారాయణ డిఆర్‌ఓ ఓబులేసు ను కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

'బూచేపల్లి'కి వైసీపీ నేతల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ హోదాలలో ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దర్శి లోని ఆయన నివాసం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని కలిసి పూల బొకేలు, పుస్తకాలు, పెన్నులు, అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చింతా శ్రీనివాస్ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటీసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, వైసీపీ రాష్ట్ర యువజన కమిటీ కార్యదర్శి చాగంరెడ్డి కృష్ణ చైతన్య రెడ్డి, మారెళ్ళ సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వర్లు, మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తిలో దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలకు అలాగే సంతనూతలపాడు నియోజకవర్గ చీమకుర్తి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూచేపల్లి అభిమానులు,వైఎస్సార్ సీపీ కార్యకర్తలు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పువ్వాడి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం రాత్రి స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురంను జిల్లాగా ప్రకటించినందుకు వందలాది మంది కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు, 2026 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కనిగిరి శాసన సభ్యులు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, బిల్డర్ పువ్వాడ వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్లు నరసింగ సాంబయ్య, ముబీన మౌలాలి, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య పాల్గొన్నారు.

ఏపీ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కల్లగుంట హేమంత్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్స్ ఏజెంట్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా కల్లగుంట హేమంత్‌ని రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్ నియమించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు హేమంత్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్‌కి ధన్యవాదములు తెలియజేశారు. నా యందు నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని నిలబెడతనాని జిల్లాలో అసోసియేషన్ పూర్తి స్థాయి కమిటీ వేసి బలోపేతం చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పచ్చిపులుసు రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

చంద్రబాబు హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర -కంభం :

రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నసమయంలో అయన ఇచ్చిన హామీమేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు జరిగిందని గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. కంభం పట్టణంలోని అర్ధవీడు, బెస్తవారిపేట్, కంభం మండలాల కాపుబలిజ సేవ సంఘం బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన 2026 నూతన సంవత్సర కేలండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన నిధులను ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజక వర్గంలో కంభం తోపాటుగ అర్ధవీడు, బెస్తవారిపేటమండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అవసరమన్నారు. మార్కాపురం జిల్లాయేర్పాటులో తన వంతు కృషి ఉందని తెలిపారు. బలిజసంఘం కార్యవర్గం సభ్యుల అభ్యర్ధనమేరకు శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం పక్కన వంగవీటి మోహన రంగ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా ఎమ్మెల్యే స్పందించారు.అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం, అర్ధవీడు, బెస్తవారిపేట మండలాల బలిజ, కాపు సంఘ పెద్దలు, టిడిపి నాయకులూ పాల్గొన్నారు.

ఏబీసీ హైస్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర -తాళ్లూరు: ఏబీసీ హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారిగా కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు డ్యాన్స్‌లు చేస్తూ ఆనందంతో గడిపారు. కరస్పాండెంట్ టీ.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, డైరెక్టర్ కలేషా బాబులు పాల్గొని నూతన సంవత్సర సందేశాన్ని అందించారు. అనంతరం నూతన సంవత్సర కేకును కట్ చేసి ప్రారంభించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యే కందుల, మాజీ ఎమ్మెల్యేలు అన్నా, జంకె నివాసాల వద్ద కోలాహలం

విశాలాంధ్ర-మార్కాపురం : జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. దానికి తోడు నూతన జిల్లాగా మార్కాపురం కావడంతో నూతన సంవత్సర వేడుకలతో పాటు జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూడా పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మాజీ వైసీపీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డిల నివాసాల వద్ద ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏవన్‌గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్, సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె కాశిం, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, వైసీపీ స్టేట్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి నివాసంలో, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పి యాదవ్‌లకు వారివారి కార్యాలయాల్లో పలువురు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వై శివరామిరెడ్డిని రెవెన్యూశాఖ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీఎస్పీ

కార్యాలయంలో డిఎస్పీ డాక్టర్ యు నాగరాజును సీఐలు పి సుబ్బారావు, కె మల్లికార్జునరావులతో పాటు పట్టణ, రూరల్ ఎస్‌ఐలు ఎం సైదాబాబు, అంకమరావులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ జిల్లా కార్యాలయాల్లో కూడా నూతన వేడుకల సంబరాలు జరిగాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గురువారం అర్ధరాత్రి శ్రీ షిరిడీసాయినాధుని ఆలయంలో పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు పి సత్యనారాయణ, గోపాలుని హరిహరరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న్యూ ఇయర్ క్యాలెండర్‌ను మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఏపీయూడబ్ల్యు జిల్లా

అధ్యక్షులు ఎన్‌వి రమణలతో ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యంగా యువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. దీంతో పట్టణంలో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది.

టీడీపీ నేతలకు 'మన్నం' శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులకు మండలంలోని కంబాలదిన్నె టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు తదితరులు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

41 మందికి మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలకు అప్‌గ్రేడ్ ఉత్తర్వులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడి నుండి 41 మందిని మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్గ్రేడ్ చేస్తూ గురువారం కార్యకర్తలకు కనిగిరి సిడిపిఓ పి.సరోజిని ఉత్తర్వులతో కూడిన కార్యకర్తలకు నియామక పత్రములు అందించారు. సిడిపిఓ పరిధిలోని 41 మంది ఉత్తర్వులు అందుకున్న వారు గురువారం నుండి మెయిన్ కార్యకర్తలుగా పరిగణించబడతారు. వారికి 11,500 రూపాయలు గౌరవ వేతనం అందించబడుతుందని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా విధి నిర్వహణలో భాగంగా విధి నిర్వహణలో భాగంగా ప్రత అంగన్వాడీ కార్యకర్త ఉత్తర్వులులో నిర్దేశించిన ప్రకారం విధిగా శిక్షణా తరగతులకు హాజరు కావలసి ఉండవలసి ఉంటుందని ఉత్తర్వులు పేర్కొన్నారు. మెయిన్ అంగన్వాడి కార్యకర్తగా నింపబడిన వారు పుట్టిన తేదీ నుండి 62 సంవత్సరాల వరకు కొనసాగించబడతారు, ఈ నియామకం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి రెగ్యులర్ నియామకమునకు క్లెయిమ్ చేయుటకు అర్హత లేదని ఆ ఉత్తర్వులు తెలపడం అయినది. మెయిన్ కార్యకర్తలుగా అర్హత పొందిన వారు వారి సర్టిఫికెట్లలో తప్పుడు పత్రాలు పొంది పరిచినట్లయితే తక్షణమే ఎలాంటి నోటీసు లేకుండా తొలగించబడతారని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరోజినీతో పాటు సూపర్వైజర్లు సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం అంగన్వాడికార్యకర్తలు పాల్గొన్నారు.

యువతలో నయా జోష్

కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో ప్రజలు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పీసీపల్లి మండలంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు ఆశయాలు నెరవేరాలని కోరుకుంటూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

నేతలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పొన్నలూరు : సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారీ టైం బోర్డు చైర్మన్ సత్య, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు గురువారం వారి నివాసం వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు,మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కర? కోటిరెడ్డి, టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, పల్లపోతు ప్రసాద్, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకటరావు, పల్లపోతు రమేష్ బాబు, వల్లపోతు వెంకట్రావు, ఉన్నం శ్రీనివాసులు, చల్ల సురేష్, చల్లా శ్రీనివాసులు, మోరు బోయిన మాల్యాద్రి, గట్టు బోయిన మల్లికార్జున, దాసరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలం పెద్ద అలవలపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పువ్వాడి నాగరాజు వారి తల్లిదండ్రులు తల్లిదండ్రులు పువ్వాడి నాగయ్య జయమ్మ జ్ఞాపకార్థకంగా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం రూ.1,11,111 రూపాయలు నగదును గురువారం కనిగిరిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి కోసం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముందుకొచ్చి సాయం అందించడం అభినందనీయమని అన్నారు. పువ్వాడి నాగరాజు మాట్లాడుతూ శాసనసభ్యులు ఉగ్ర ఆదేశాల మేరకు విరాళాన్ని గ్రామ నాయకులతో కలిసి అందించినట్లు తెలియజేశారు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధిలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా శ్రీరాములు పువ్వాడి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను చీమకుర్తి శ్రీనివాసరావు ఆవిష్కరణ

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు జనవరి 1 తేదీన విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విశాలాంధ్ర క్యాలెండర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వీరి వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ షేక్ న్యామతుల్లాబాషా మరియు ఎండీ తాహూరా లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ చైర్మన్ న్యామతుల్లా గత 31 సంవత్సరాలుగా సంస్థను ఆదరిస్తున్న ఒంగోలు ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ నూతన సంవత్సరం సందర్భంగా 100 మంది పేద విద్యార్థులకు ఉచిత జాబ్ ఓరియేంటెడ్ కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఈనెల 4వతే దీలోపు దరఖాస్తు చేసు కోవాలని వారు కోరారు. విద్యార్థులు విద్యార్థినులు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలోసమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణ శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కందుకూరు నియోజకవర్గ ప్రజలపై ఆ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుని ఈ కొత్త సంవత్సరంలో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగినది. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రతి గ్రామము నుండి స్వచ్ఛందంగా తరలివచ్చి బుర్రా మధుసూదన్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ నూతన సంవత్సర కేకును వైయస్సార్ కుటుంబ సభ్యుల సమక్షంలో కట్ చేసి విచ్చేసిన సభ్యులందరికీ పంపిణీ చేయించారు. నియోజకవర్గంలో నలుమూలల నుండి తనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులకు బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రేమపూర్వకంగా ఆహ్వానించి నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రేమవిందు అందరితో పంచుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలు సుఖశాంతులలో వర్ధిల్లాలి

- జెడ్పీటీసీ, ఎంపీపీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, ఈ నూతన సంవత్సరం మీకు అత్యంత శుభదాయకంగా ఉండాలని, ఈ కొత్త సంవత్సరంలో మీరు మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో, పూర్తి ఆరోగ్యంతో జీవించాలని మీ కోరికలన్నీ తీరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జెడ్పీటీసి ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక ఆకాంక్షించారు. గురువారం మండలంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలను ఎంపీడీఓ వై. శంకరరావుమరియు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సలహాదారు ఇంటూరి హరిబాబు,పొనుగోటి మహేష్, ఎంపీడీఓ వై. శంకరరావు, డిప్యూటీ ఎంపీడీఓ (పంచాయతీస్)నారాయణరావు, డిప్యూటీ ఎంపీడీఓ (జిఎస్‌డబ్ల్యూ ఎస్)టి. రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో దర్శి అభివృద్ధి సాధ్యం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : 2026 నూతన సంవత్సరం సందర్భంగా దర్శి పట్టణం, ఎల్‌పి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల రమేష్ దర్శి పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజానీకానుద్దేశించి దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి ప్రజల హృదయాలలో నాకు సముచిత స్థానం ఇచ్చినందుకు మీ అభిమానిగా మీ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి సొసైటీ బ్యాంక్ చైర్మన్ శేఖర్ పంతులు, దర్శి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంకా బిజెపి జనసేన నేతలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. ముందుగా పట్టణ టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన 40 కిలోల భారీ కేకును ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేసి, నియోజకవర్గ ప్రజల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ నేతలు యాపిల్ దండతో, సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కందుకూరు పట్టణంతో పాటు కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు, గుడ్లూరు మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో టిడిపి కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పేందుకు కార్యకర్తలు క్యూ కట్టారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు 50 వేలు, ఇంకా మరి కొంతమంది కలిపి సుమారు రెండు లక్షలకు పైగా విరాళాలను ఎమ్మెల్యే చేతికి అందించారు. ఎంతో వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరావు మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ, కల్లూరి శైలజ మరియు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనకపట్టణంగా మార్చడమే తమ లక్ష్యమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే ఉగ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఉగ్ర భైరవ వనం ప్రాంగణానికి చేరుకోగా, అప్పటికే శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. భైరవ వనం వైపు వెళ్లే దారి పొడవునా స్వాగత ఫ్లెక్సీలతో పాటు వేడుకల ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడింది.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఎమ్మెల్యే బూచేపల్లి ఆవిష్కరణ

విశాలాంధ్ర-దొనకొండ: 'విశాలాంధ్ర' నూతన సంవత్సర కేలండర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక గత 77 ఏళ్ళకు పైగా నిజాయతీగా సేకరిస్తూ, ప్రజా సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తూ, పాఠకులతో మమేకమై చేస్తున్న విశిష్ట సేవ ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి అజయ్ రమణ, నూనె వెంకటరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, భీమినేని వెంకటేశ్వర్లు, గొంగటి పోలిరెడ్డి, సయ్యద్ ముజాయిద్, వడ్లమూడి బుజ్జి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, ముదమంచు చిన్న మసలయ్య పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకల నిర్వహణ

విశాలాంధ్ర -తాళ్లూరు: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తాళ్లూరు, తూర్పు గంగవరంలలో యువకులు కేరింతలు కొడుతూ సందడి చేసారు. మహిళలు ఎక్కువగా దైవ సన్నిధిలో గడపటానికి ఇష్టపడ్డారు. రాజకీయ నాయకులు ఆయా పార్టీల అధినాయకులను కలసుకుకుని శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి,వైస్ ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటక రంగ సంస్థ డైరెక్టర్ ఓబులు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకట రావు, కరువది డిస్ట్రిబ్యూషన్ కమిటీ వైస్ చైర్మన్ తూము శివ నాగి రెడ్డి, రమేష్, శ్రీను, నాగేశ్వర రావులు తహసీల్దార్ రమణారావు, ఎంపీడీఓ అజితలను కలసి

సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ సుబ్బయ్య, ఎస్సై మల్లిఖార్జున రావు, వైద్యాధికారి ప్రవీణ్, తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనికలను ఉపాధ్యాయులు, ఆయా కార్యాలయాల సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్శి, చీమకుర్తి, ఒంగోలు తరలివెళ్లి ఆయా పార్టీల అధినాయకులను కలిసారు. పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. దర్శి నియోజక

వర్గ కేంద్రమైన దర్శికి తరలివెళ్లి గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌లను కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను ఆపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూధన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మాజీ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డిలు కలిసి ఘనంగా సత్కరించారు.

ఎస్ఐ అనోక్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన పామూరు నూతన సబ్ ఇనిస్పెక్టర్‌గా కే అనూక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొండెపి ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐను స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా, కలెక్టర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సిఎస్‌పురం : స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ (ఏపీటీఎఫ్) 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, కనీస వేతనాల సలహా సంఘం సభ్యులు బొమ్మన బోయిన వెంగయ్య, యస్.సి.మాలకొండయ్య, టీడీపీ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపీటీఎఫ్ సిఎస్ పురం మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జెఎస్ ఆనంద్ బాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల్లో ఏపీటీఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై వారు వివరించారు.

ప్రజలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని అబ్దుల్ కలాం కాలనీలో సజీవ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో గురువారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సజీవ ప్రార్థన మందిరం పాస్టర్ రమేష్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అక్కయ్య పాలెం మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు హాజరై,కాలనీ ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో అవసరమైన వారికి సహాయం చేయడం మానవతా బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం కాలనీకి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బైక్‌ను ఢీకొన్న లారీ... యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన అద్దంకి భవాని సెంటర్లో గురువారం ఉదయం జరిగింది.సింగరకొండ వైపు నుంచి అద్దంకి వస్తున్న లారీ భవాని సెంటర్లో బైకును ఢీకొనడంతో వాహన చోదకుడు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన నాగూర్ వలికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుడిని వైద్య చికిత్స కోసం 108 సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ప్రమాదంలో నాగూర్ వలి కాలు మడిమ భాగం నుజ్జు నుజ్జు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

బాలికలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - చీరాల : బాలికలు కష్టపడి చదివి ఉద్యోగంతో ఆర్థికంగా ఎదిగిన తర్వాతనే వివాహం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి చీరాల మండలం, కుర్లవారిపాలెం గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి,డిఈఓ శ్రీనివాస్‌రావ్‌తో కలసి నూతన సంవత్సర సందర్భంగా బాలికలకు నోట్‌బుక్స్, పెన్స్, పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ బాలికలు చదువుతో పాటుగా క్రీడలలో రాణించాలన్నారు. నూతన సంవత్సరములో బాలికలు ఏమి గోల్ పెట్టుకున్నారని, ఎలాంటి క్రీడలు అంటే ఇష్టమని, ఇటీవల మన భారత దేశం అమ్మాయిలు మహిళ ప్రపంచ కప్పు ు గెలవడం జరిగిందని, మీరు కూడా క్రికెట్ అడుతారా,చెస్, స్కిప్పింగ్ వంటి ఆటలలో రాణించాలని కలెక్టర్ సూచించారు.కొందరు బాలికలు సమయం వృదాచేయకుండా బాగా చదువుకోవడం, మా విద్యాలయంలో అందరం మంచి మార్కులతో పాస్ అవ్వాలని సమాధానాలను కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందని బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి సేవ చేసే విధంగా ఎదగాలని బాలికలకు సూచించారు.ఈ సందర్భంగా బాలికలకు నోట్ బుక్స్ పెన్సన్ కలెక్టర్ దంపతులు బాలికలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయురాలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను వందశాతం సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో స్వేచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాకు మొదట విడతగా 8ఈ ఆటోలను కేటాయించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్,ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను 100శాతం సేక రించాలని సంబంధిత అధికారుల ను ఆదే శించారు.జిల్లాను, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చ డం కోసం ప్రతి రోజు చెత్త వంటి వ్యర్థాలను నిర్మూలించడం కోసం రాష్ట్రంలోనిస్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జిల్లాలో ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు.గ్రామ స్థాయిలో ప్రతి రోజు చెత్త సేకరణ అనంతరం చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించేందుకు ఈ ఆటోలను స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు మొదటి విడతలో 8 ఈ ఆటోలు రావడం జరిగిందని ఈ ఆటోలను చీరాల,బాపట్ల,పర్చూరు,చెరుకుపల్లి,నగరం,కర్లపా లెం,కరస్పాడు,అద్దంకి మండలాల పరిధిలోని దేవినూతల,వెస్ట్ బాపట్ల,దేవరపల్లి,బలుసుపాలెం,నగరం,సింగరకొం డపాలెం,కర్లపాలెం,పామిడిపడు గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలను గురువారం జిల్లా కలెక్టరేట్ నుండి సంబంధిత మండలాలకు పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకరావ్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త ఆశయాలతో 2026కు స్వాగతం

విశాలాంధ్ర - సంతమాగులూరు : కొంగొత్త ఆశలు,సరికొత్త ఆశయాలతో నూతన సంవత్సరం 2026కు సంతమాగులురు మండల ప్రజలంతా స్వాగతం పలికారు. బుధవారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి.యువత పలు సామాజిక మాధ్యమాలు ద్వారా మెసేజ్‌లతో హోరెత్తించారు. మరికొందరు అయితే 'ఆంగ్ల సంవత్సరం వద్దు ఉగాది ముద్దు'అనే కొటేషన్లతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే అధికారులు,ఉపాధ్యాయ,ప్రజా సంఘాల నాయకులు కూడా కేకులు కట్ చేశారు.ఈ నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంతమాగులురు పోలీసు సర్కిల్ సీఐ వెంకట్రావు పర్యవేక్షణలో స్టేషన్ ఎస్సై పట్టాభిరామయ్య,సిబ్బందితో కలిసి చర్యలు చేపట్టారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల : నూత సంవత్సర విశాలాంధ్ర చీరాల క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా విశాలాంధ్ర ఇన్‌చార్జ్ జి.అశోక్‌కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ విశా లాంధ్ర పత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ సమాజహితానికి సంబంధించిన అంశాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేస్తోందని ప్రశంసించారు.ప్రాంతీయ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజా స్వరం ప్రభుత్వానికి చేరవేయడంలో విశాలాంధ్ర విశేష కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విశాలాంధ్ర ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

ప్రజలకు మంచి జరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా ప్రజలందరికీ,అధికారులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు,ఈ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషం గా ఉండాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ బంగ్లాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వ హించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో వేద పండితుల కలెక్టర్ దంపతులను ఆశీర్వాదంచారు.కలెక్టర్‌ను కలిసిన వారందరూ విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్లు తదితర సామగ్రిని కలెక్టర్‌కు అందజేస్తూ శు భాకాంక్షలు తెలిపారు. 2026 సంబంధించి జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం,యుటిఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను డైరీలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావ్,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, కలెక్టర్‌ను కలిసినూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరు సంతోషంగా ఉండాలి: మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలు బాగుంటేనే రాష్ట్ర బాగుంటుందన్న ముందుచూపు కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ నూతన సంవత్సరంలో బాపట్ల జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం ఒక ప్రకటనను తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళుతున్న జిల్లా అధికారులకు,సంక్షేమ పథకాలు అందు కుంటున్న ప్రజలందరికి ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలన్నారు.ం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,జాయింట్ కలెక్టర్ భావన,జిల్లా అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధురాలిని మోసగించిన వ్యక్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర-కొల్లూరు : వృద్ధురాలిని నమ్మించి చెల్లని చెక్కులు, పోర్జరీ సంతకాలతో కూడిన ప్రామిసరి నోట్లు ఇచ్చి నగదు అప్పుగా తీసుకుని మోసగించిన వ్యక్తులపై కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీఉలు తెలిపిన వివరాల మేరకు.. కొల్లూరుకు చెందిన సూరపనేని రాజేశ్వరి అనే వృద్ధురాలు తన వైద్య ఖర్చులు, ఇతర అవసరాల కోసం పొదుపు చేసుకున్న నగదు రూ. 17 లక్షలు పొదుపు చేసుకుంది. ఆమె వద్ద నగదు ఉన్నట్లు తెలుసుకున్న కొల్లూరుకే చెందిన గూడూరు శ్రీనివాసరావు, అతని భార్య శ్రీ విద్య, వారి కుమారులు తరుణ్‌సాయి, నితీష్‌లు తమకు వ్యాపార కార్యకలాపాల కోసం నగదు అత్యవసరమని నమ్మించి అప్పుగా నగదు తీసుకున్నారు.

ఇటీవల వృద్ధురాలికి నగదు అవసరమై వారిని అడగగా, రూ. 6 లక్షలు చెల్లించి మిగిలిన రూ. 11 లక్షలు చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడటంతోపాటు, అసభ్య పదజాలంతో దూషించడం ప్రారంభించారు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కొల్లూరు పోలీసులు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

నేటి నుంచి భూహక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - చినగంజాం : మండలంలో గతంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ హక్కు పత్రాలు గొనసపూడి,చింతగుంపల్లి, కడవరకు దురు గ్రామాల్లో శుక్రవారం నుండి హక్కుదారులకు పంపిణీ చేస్తారని చిన్నగంజాం తాసిల్దార్ జి.ప్రభాకరరావు తెలిపారు.శుక్రవారం ఈనెల 3వ తేదిన గొనసపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద,4వ తేది శనివారం చింతగుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద,7వ తేదిన కడవకుదురు గ్రామ పంచాయతీలలో ఉదయం 11.00 గంటల నుండి పంపిణీ చేస్తారని,కావున రైతులు అందరు హాజరై భూ హక్కు పత్రాలు తీసుకోవాలతని తహసీల్దార్ తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కేక్ కట్ చేసి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో నేరాలను తగ్గించడంలో,శాంతి భద్రతలను పరిరక్షించ డంలోజిల్లా పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్థ వంతంగా పనిచేసిందన్నారు.మొంథా తుఫాను సమయంలో తుఫాను అనంతర పరిస్థితుల్లో పోలీస్ శాఖ స్పందించిన తీరు ప్రశంసనీయమ న్నారు.పోలీస్ శాఖ వేగంగా స్పందించడం వలన సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. తుఫాను సమయంలో జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించిందన్నారు. పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రార్థనకు వెళ్లిన 15 మంది వరద నీటిలో చిక్కుకుపోయిన సందర్భంలో వారిని పోలీసులు చాకచక్యంగా రక్షించారన్నారు.అదే విధంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ప్రమాదవశాత్తు పడిన వ్యక్తిని డ్రోన్‌ల ద్వారా గుర్తించి, ఎస్‌డీఆర్ఎఫ్,పోలీస్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వాగులోకి వెళ్లి యువకుని ప్రాణాలను రక్షించారన్నారు. అదేవిధంగా చిన్నగంజా పోలీస్ స్టేషన్ పరిధిలో వరద నీటిలో చిక్కుకున్న ఇద్దరు రైల్వే శాఖ ఉద్యోగులను పోలీస్ సిబ్బంది రక్షించారన్నారు.మరో ఘటనలో పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు రవాణా సదుపాయం లేకపోవడంతో ఇంకొల్లు ఎస్సై వేగంగా స్పందించి తన పోలీస్ వాహనంలో మహిళను ఆసుపత్రికి తరలించడంతో ఆమె ఇద్దరు శిశువులకు జన్మనిచ్చిందన్నారు.పోలీస్ అధికారులు వేగంగా స్పందించడం వల్లనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారన్నారు.మొంథా తుఫాను సమయంలో భారీ గాలులకు నేలకొరిగిన 383 చెట్లు, 127 విద్యుత్ స్తంభాలు,36 హోర్డింగులను సమాచారం అందుకున్న 20 నుంచి 30 నిమిషాల లోపే తొలగించి,ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారన్నారు.ఈ వేగవంతమైన చర్యల వల్ల 25 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. సైబర్ కేసుల విచారణలో జిల్లా పోలీస్ యంత్రాం గం ఎంతో సమర్థవంతంగా పనిచేసింద న్నారు. బాపట్ల జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కావ డంతో చుట్టుపక్క జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి యాత్రి కులు సూర్యలంక, రామాపు రం,వాడరేవు తదితర సముద్రతీర ప్రాంతాలకు విచ్చేస్తుంటారని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.బహిరంగ ప్రదేశాల్లో, సముద్రతీరాల్లో మద్యం సేవించిన వారిపై,మద్యం సేవించి సముద్రంలోకి దిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రౌడీలు, పాత నేరస్తులు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించా రు.గతంతో పోలిస్తే ఈ సంవత్సరం శాంతిభద్రత లను మరింత మెరుగ్గా పరిరక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు,రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్,ఏఆర్ డీఎస్పీ విజయసారథి పాల్గొన్నారు.

చీరాల నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందు కు తన సాయ శక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.ప్రజల ఆశీస్సులు సహకారంతో చీరాలను అభివృద్ధి బాటలో నడిపిస్తానని స్పష్టం చేశారు.నూతన సంవత్సరం సందర్భంగా చీరాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం వేలాదిమంది ప్రజలు అధికారులు కూటమి నాయకులు కార్యక ర్తలతో కిక్కిరిసిపోయింది.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చీరాల అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.నాయకులు,కార్యకర్తలు అధికారులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

ఎడ్ల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన పోలు రాదా ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు.గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ క్రీడలకు ప్రతీకగా నిలిచే ఈ పోటీలు పశుపోషకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నా రు.పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణమని రైతులు పశుపోషకుల కష్టానికి గుర్తింపుగా ప్రతి ఏడాది నూతన సంవత్సర సందర్భంగా ఈ పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ తరహా కార్యక్రమాలు యువతను సంప్రదాయ క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు గ్రామీణ జీవన విలువలను తరతరాలకు అందుతాయని తెలిపారు.పోటీల నిర్వ హణకు ముందుండి కృషి చేసిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొని పోటీలను ఉత్సాహంగా తిలకించారు.

కేసనకు ఘన సత్కారం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రేపల్లె నియోజకవర్గ నిజాంపట్నం మండలంలోని తమ స్వగ్రామమైన బొర్రావారిపాలెంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అహీర్ అవార్డు గ్రహీత బీసీ బంధు కేసన శంకరరావును ఘనంగా సన్మానించారు.నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పేదలు బడుగుల ఆరాధ్య నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోటెత్తిన జన ప్రభంజనం తమ బీసీ బందును ఆత్మీయతానురాగాలతో గజమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరిస్తూ,తమ శుభాశీస్సు లను తెలియజేశారు.అణగారిన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా వారి నాయకత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన అనేక ఉద్యమాలు పోరాటాల గురించి తెలియజేస్తూ, పలువురు బీసీ నాయకులు కార్యకర్తలు ఈ సంద ర్భంగా వారి సేవలను కొనియాడారు. బీసీలకు ఇచ్చిన హామీల మేరకు జనాభా దామాషా మేరకు చట్టసభలలోను స్థానిక సంస్థలలోనూ రిజర్వేషన్లను చట్టబద్ధ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నా రు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఒత్తిడి పెంచైనా పార్లమెంటుచే రాజ్యాంగ సవరణ చేయించి,ఆపై రాజ్యాంగం షెడ్యూల్-9లో పెట్టించడం ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ చట్టపర రక్షణ కల్పించాలన్నారు. . అన్ని రంగాలలో ఓబీసీల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించాల న్నారు.బీసీల సాధికారితతోనే వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ వికసిత్ భారత్ సాధ్యమని శంకర రావు అన్నారు. రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వర రావు,గ్రామ సర్పంచ్ కేసన నాగముత్యాలమ్మ, ఎంపిటిసి బొర్రా బుదారంకమ్మ,రామకృష్ణ,కాగితాల సుబ్బారావు, జుజ్జువరపు సురేష్,చింతల ప్రసాద్, అనగాని హరికృష్ణ, శ్రీనివాసమూర్తి, రాఘవయ్య, ఏడుకొండలు చినబాబు,సాయిబాబు,కూరపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

నామన వెంకటశివన్నారాయణ ఆధ్వర్యంలో

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని చిలురోడ్డులోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలుతో కలసి నూతన సంవత్సర వేడుకలు నిర్వ హించారు.అనంతరం నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియపరుస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో జి చిలకల సురేంద్ర మాధురి,రాజేష్,మోహన్,దాదా,జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనాధ బాలలతో నవీన్ నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : శారాఫెయిత్ ఫౌండేషన్ విద్యార్థులతో ప్రముఖ రియల్టర్ గంటా నవీన్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.నూతన సంవత్స రంలో విద్యార్థులందరూ బాగా చదువుకుని ఆనందంగా గడపాలని ఆశీస్సులు అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జె.పంగులూరు : పంగులూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 3వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని,కావున సదరు సమావేశానికి అందరు మండల స్థాయి అధికా రులు,పంచాయితీ కార్యదర్శులు, అజెండానకు సంబంధించిన అధికారులు తప్పక హాజరు కావలసినదిగా ఆమె కోరారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీలో చురుకుగా పనిచేసినందుకు గాను మండల స్థాయిలో ఉత్తమ కార్యకర్తగా గుర్తింపు పొందిన కోరిటాల వంశీ కృష్ణను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించా రు.గత ఎన్నికల్లో పార్టీ కోసం శ్రమించి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి మంచి మెజార్టీ తెచ్చినందున,గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న గుదే తారక రామారావు కొరటాల వంశీకృష్ణను ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు.తెలుగుదేశం పార్టీ అవార్డును ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వ రరావు,రాయపాటి సీతయ్య,కోయ సతీష్, కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్ ,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంత రావు పోపూరి సాంబశివరావు సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు, సతీష్ తదితరులు అభినందించారు.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో రహదారి భద్రతకి సంబంధించిన ప్రచార బ్యానర్స్,పోస్టర్స్‌ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 1వ తేదీ నుండీ 31వ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.అనుకోకుండా సంభవించే ఈ రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,ఇది చాలా బాధాకరమని,ఈ ప్రమాదాల సంఖ్యను జీరోకు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు.రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరిలో రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా,పోలీస్,ఆర్అండ్‌బి,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్,ఆర్‌టిసి,నేషనల్ హైవేస్, వైద్య అండ్ ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రవాణా శాఖ అధికారి టికె పరందామ రెడ్డి,డీఎం అండ్ హెచ్ ఓ విజయమ్మ,డిఎస్పీ క్రైమ్స్ పి.జగదీష్ నాయక్,ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎం.నళిని,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎన్.రాజన్‌బాబు,బాపట్ల డిపో మేనేజర్ ఎస్.గురవా రెడ్డి,ఎన్.హెచ్ .ఎ.ఐ అధికారులు,రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపన్నులకు అండగా రాధాకృష్ణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలగతోటి రాధాకృష్ణమూర్తి ఆపన్నులకు అండగా నిలిచారు.సదరు గ్రామంలో గత నెలలో అనారోగ్యంతో పెరుమాళ్ళ నాగేశ్వరరావు చనిపోగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా అతని పెన్షన్‌ను తన భార్య అయిన పెరుమాళ్ళ అంజమ్మ పేరుతో వెంటనే మంజూరు చేయించవలసిన అవసరం రాగా ఆ విషయాన్ని గ్రామ టీడీపీ నాయకుడైన తెలగ తోటి రాధాకృష్ణమూర్తి అంజమ్మ కుటుంబ పరిస్థితిని గమనించి వెంటనే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విషయాన్ని తెలియజేశారు.వెంటనే అంజమ్మ పేరుతో సామాజిక పింఛన్ ఇప్పించవలసినదిగా అభ్యర్థించగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మానవతా దృక్పథంతో స్పందించి సంబంధిత అధికారులకు విషయాన్ని తెలియపరచి వెంటనే అంజమ్మకు పింఛన్ ఇవ్వవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. గురువారం జనవరి ఒకటో తేదీన అంజమ్మకు పెన్షన్ మంజూరు చేయించి వారి గ్రామమైన జాగర్లమూడివారిపాలెంలో పెన్షన్ సొమ్మును అధికారులు తెలుగు తోటి రాధాకృష్ణమూర్తి సమక్షంలో ఆమెకు అందించారు.విషయము తెలిసిన వెంటనే స్పందించి ఆ విషయాన్ని మంత్రి రవికుమార్‌కు తెలియజేసిన రాధాకృష్ణమూర్తికి విషయం తెలుసుకున్న వెంటనే పెన్షన్ మంజూరు చేయించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కురుమళ్ళ అంజమ్మ వారి కుటుంబ సభ్యులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.

సందడిగా ఎమ్మెల్యే వేగేశన క్యాంప్ కార్యాలయం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాపట్ల నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం,జనసేన,బీజేపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే బాపట్ల నియోజకవర్గ ప్రజలకు,తెలుగుదేశం,జనసేన,బీజేపి శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు,అధికారులు పూలదండలు,బుకేలకు బదులుగా విస్తృతంగా నోట్ బుక్‌లు,పెన్నులు ఇచ్చి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు.

'రేపూడి'కి ఘన సత్కారం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు విద్యుత్ ఉపకేంద్రంలో ఒప్పంద ఉద్యోగిగా విధులు నిర్వహించిన రేపూడి నాగేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని అధికారులు స్థానిక ఉపకేంద్రంలో ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు.జ్ఞాపికను అందించి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్యుత్ ఏఈలు రవితేజ,వీరాంజనేయులు,సబ్ స్టేషన్ సిబ్బంది,ఉద్యోగులు,అధికారులు, ఒప్పంద ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా నాగరాజు,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు ఉన్నారు.

గుంటూరు ఐజీ త్రిపాఠీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీకి బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీని గురువారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అదనపు డీజీపీ మహేష్ చంద్ర లడ్డాకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకుని ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ మహేష్ చంద్ర లడ్డాని విజయవాడ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి సీపీఐ కార్యాలయం దర్శి చెంచయ్య భవన్‌లో సీఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ పోరాటాలతో ప్రజలకు సంబంధించిన విషయాలను కార్మికులకు సంబంధించిన సమస్యలను సాధించుకునే తరుణం వచ్చిందని తెలిపారు. సీపీఐ పార్టీకి సంబంధించిన అనుబంధ సంఘాలన్నీ సమస్యలను పరిష్కరించే దిశగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంతో ప్రకాశం జిల్లా నుండి మార్కాపురం జిల్లా ఏర్పడిందని, పశ్చిమ ప్రాంతానికి జిల్లా సాధించుకోవడం జరిగిందే కానీ వనరులు లేని జిల్లాగా ప్రకటించారని ఆయన అసంతృప్తినేక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఏనుబరి రవి, మండల కార్యదర్శి జిపి రామారావు, కాసిం పీరా, సుబ్బారావు, గుజ్జుల బాలిరెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనారాయణ స్వామి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సిఎస్ పురం : నూతన సంవత్సరం సందర్భంగా హెచ్ఎం పాడు రోడ్డు లోని ఎకోపార్కు వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో టిడిపి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గం, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానము యొక్క ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు మర్యాద పూర్వకంగా కలిసి వారిచే దేవస్థానం యొక్క 2026 నూతన సంవత్సరం క్యాలెండరును గురువారం ఆవిష్కరించడం జరిగినది. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పేరును మార్చిన ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర-పామూరు : మార్కాపురం ప్రత్యేక జిల్లా గా ప్రభుత్వం ప్రకటించింది. 2025 డిసెంబర్ 31వ తేదీ నుండి మార్కాపురం జిల్లాకు అధికారులను కూడా కేటాయించడం జరిగింది. ప్రకాశం జిల్లాలో ఉన్న పామూరు మండలం మార్కాపురం జిల్లాలో కలిసింది. దీంతో అధికారులు ప్రభుత్వ కార్యాలయాల కు మార్కాపురం జిల్లా గా బోర్డులు ఏర్పాటు చేశారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పిట్టు తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ గత కొన్ని రోజులుగా జరుగుతున్న జైశ్రీరామ్ రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు బుధవారం అర్ధరాత్రితో ముగిశాయి. ఎంవీరాజుపాలెం గ్రామంలోని గత నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 10 రోజులు పాటు నిర్విరామంగా చెడుగుడు పోటీలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 31 టీంలు చెడుగుడు పోటీల్లో పాల్గొని అత్యంత క్రీడా ప్రతిభ కనపరిచారు. 31వ తేదీ ఆఖరి రోజు ఫైనల్‌లో కర్లపాలెం పిట్టు శ్రీనివాసరెడ్డి మెమోరియల్ - శివారెడ్డి ఈవెంట్స్ నెల్లూరు జట్ల మధ్య అత్యంత ఉత్కంఠబరితంగా సాగిన మ్యాచ్‌లో శివారెడ్డి ఈవెంట్స్ విజయం కైవసం చేసుకుని విజేతగా నిలువగా రన్నర్‌గా పిట్టు శ్రీనివాసరెడ్డి మెమోరియల్ కర్లపాలెం జట్టు నిలిచింది. మొదటి బహుమతి రూ.55555, రెండవ బహుమతి 35555 రెండు జట్లకు చెరుకుపల్లి మండలం నడింపల్లికి చెందిన సూరి (అనగాని సేన) స్పాన్సర్ అందజేయగా స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ నగదు బహుమతిని అందజేశారు. రెండవ బహుమతి ఆట్ల వెంకన్న కావూరి శివకృష్ణారెడ్డి స్పాన్సర్ చేయగా ఎమ్మెల్యే వేగేశన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ క్రీడలతో యువత మధ్య స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని తెలిపారు. యువకుడు ఉత్సాహవంతుడు పిట్టు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చెడుగుడు పోటీలు నిర్వహించటం హర్షంచదగ్గ విషయం అని పీటీఆర్‌ను ఎమ్మెల్యే వేగేశన అభినందించారు.

-ముగ్గుల పోటీల్లో ఆట్ల రేష్మారెడ్డి ప్రతిభ

నూతన సంవత్సరం సందర్భంగా ఎంవీరాజుపాలెం గ్రామంలో పీటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 100 మంది మహిళలు యువతులు పాల్గొని రంగు రంగు రంగువల్లికలతో వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. వీటిలో ఆట్ల రేష్మారెడ్డి వేసిన రైతు దేశానికి వెన్నెముక గౌరవిద్దాం అనే క్యాప్షన్‌తో వేసిన ముగ్గు న్యాయ నిర్ణేతలను వీక్షకులను విశేషంగా ఆకట్టుకోవటంతో మొదటి స్థానంలో నిలిచి రూ.5116 నగదు బహుమతిని ఎమ్మెల్యే వేగేశన చేతుల మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పల్లం సరోజిని, నాయకులు నక్కల వెంకటస్వామి, పిట్ల వసంతరెడ్డి, షేక్ బాజీ, అగ్గిరాముడు, అప్పయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- వైఎస్ఆర్సీపీలో మోపిదేవి శ్రీనివాసరావు చేరుతున్నారంటూ ప్రచారం
- చర్చనీయాంశంగా మారిన ఫ్లెక్సీల వ్యవహారం

విశాలాంధ్ర - రేపల్లె : ప్రముఖ పారిశ్రామికవేత్త రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావు గత మూడు పర్యాయాలు రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీచేసిన సంగతి పాఠకులకు కళకు విధేయతమే.మోపిదేవి శ్రీనివాసరావు వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరుతారనే ప్రచారంతో పాటు పట్టణంలో పలు కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో నియోజకవర్గంలోని కాపులు,బీసీ, ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున మోపిదేవి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి చేరుకుని న్యూ ఇయర్ సందర్భంగా పూలమాలలు,పూల బొకేలు,దుశ్శాలతో మోపిదేవి శ్రీనివాసరావును గురువారం ఘనంగా సన్మానించి సత్కరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానిక బలమైన నాయకుడు లేకపోవడంతో వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఇప్పటి వరకు అగమ్య గోచరంలో ఉన్నారు.స్థానిక నాయకుడు కాపు యువనేత మోపిదేవి శ్రీనివాసరావుకు రేపల్లె నియోజకవర్గంలో ఓటు బ్యాంకు నాయకుడుగా గుర్తింపు పొందారు.కాపు సామాజిక వర్గంలో మోపిదేవికి బంధువులు,మిత్రులు,శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులుగా ఉన్నారు.ఎస్సీ,బీసీ మైనార్టీ వర్గ నాయకుడిగా కూడా శ్రీనివాసరావుకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి.వివిధ గ్రామాల్లో ప్రార్థన మందిరాలు, దేవాలయాలు,మసీదుల అభివృద్ధి,ప్రతి సంవత్సరంవృద్ధులకు,వికలాంగులకు,నిరుపేదలకు, నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమాలు చేపడుతూ ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. మోపిదేవి శ్రీనివాసరావు కేక్‌కట్ చేసి నియో జకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులకు,కార్యకర్తలకు న్యూఇయర్ గ్రీటింగ్స్ తెలియజేసి ఈ సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు. కేసన రాంబాబు, గుడికాలంక సర్పంచ్ శ్రీనివాసరావు, బేతపూడి కోటేశ్వరావు, పెనుమూడి నాగేశ్వరరావు, కంచర్ల సజ్జన్‌రావు, మ హ్మద్ భాష, జిలానీ,షేక్ గౌస్, నాయకులు పాల్గొన్నారు.

అభిమానులతో కోలాహలంగా శిద్దా నివాసం

విశాలాంధ్ర -ఒంగోలు : మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో తమ అభిమాన నాయకుడు శిద్దా రాఘవరావు,యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి అభిమానులు,శ్రేయోభిలాషులు,ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీగా తరలి వచ్చారుజ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సి ఓ.ఓ.ఎమ్. శివరామ్ పవన్,ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకు ను శిద్దా రాఘవరావు,శిద్దా సుధీర్ కుమార్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ.ఎమ్. శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాల ను శిద్దా రాఘవరావు దంపతులు వేసి శుభాకాంక్షలు తెలియచేసారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిద్దా రాఘవరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దర్శి మాజీ శాసన సభ్యులు నారపు శెట్టి పాపారావు, దర్శి,కురిచేడు, దొనకొండ,తాళ్లూరు,ముండ్లమూరు మండలాలకు చెందిన నాయకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంపెక్స్ అసోసియేషన్,గోల్డ్ మర్చంట్ అసోసియేషన్,సిల్వర్ మర్చంట్ అసోసియేషన్,చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవి క్లబ్, వాసవి మహిళలు,ఆర్యవైశ్య యువ జన సంఘం ప్రతినిధులు శిద్దా రాఘవ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.చీమకుర్తి ఎస్.కె.ఆర్ బదిరధుల పాఠశాల కు చెందిన విద్యార్థులు శిద్దా సుధీర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనజర్ ఉప్పుటూరి కృష్ణ,చందోలు మణికంఠ, షేక్ గౌస్ బాష గజ మాలతో శిద్దా రాఘవరావు దంపతులకు, సత్కార్యం చేశారు. వాసవి గ్రానైట్, సుదర్శన్ గ్రానైట్, గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది,దర్శి శిద్దా యూత్ ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు,జలదంకి కృష్ణారావు అధ్వర్యంలో అద్దంకి, పాముర్రు, కందుకూరు, చీరాల,ఒంగోలు ,చీమకుర్తి, తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు,దొనకొండ, మార్కాపురం, కందుకూరుకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దా రాఘవరావు దంపతులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.వాసవి క్లబ్ సభ్యులు,దర్శి ,చీమకుర్తి వాసవి మహిళలు,లయన్స్ క్లబ్,రోటరీ క్లబ్, జూనియర్ ఛాంబర్ ప్రతినిదులు, అధికారులు,తతి దరులు శుభాకాంక్షలు తెలిపారు.సరస్వతి విద్యా సంస్థల అధినేత రమణా రెడ్డి,ఏ.ఎమ్ సి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ దంపతులు,,శిద్దా పాండురంగారావు, కృష్ణ సాయి గ్రానైట్ శిద్దా హనుమంతరావు ఆపిల్ గ్రానైట్ శిద్దా సూర్య ప్రకాశ రావు, రంగమన్నార్, చలువాది హనుమంతరావు, గుప్తాస్ వీరబాబు,జిల్లా మైనింగ్ అధికారులు, హనుమంత్,హంస గ్రానైట్ చంద్ర,గ్రానైట్ వ్యాపారి రవి చంద్రన్, గౌస్ బాషా, చందోలు మణికంఠ,దర్శి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు,కరూర్ వైశ్య బ్యాంక్ సిబ్బంది, ఒంగోలుకు చెందిన వాణిజ్య వర్తక సంఘాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.శ్రీశైలం దేవస్థానం, వల్లూరు దేవస్థానం,వేద ఆశీర్వాదాలు,తీర్థ ప్రసాదాలు అందచేసారు.

దద్దాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనోత్సాహంతో పోటీపడి మరీ శుభాకాంక్షలు తెలిపారు. జై జగన్, జై దద్దాల అంటూ నినదించారు.పార్టీ కార్యాలయం జన సంద్రంలా మారింది.ఈ సందర్భంగా నూతన సంవత్సర భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.బీటీఏ, వైయస్ఆర్ టీఏ,ఏపీటీఎఫ్, హెచ్ఎంటీవీ, వివిధ సంఘాల క్యాలెండర్లను ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆవిష్కరించారు.నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు దద్దాల నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి,పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గాయం బలరామిరెడ్డి,కల్లూరి రామిరెడ్డి,ఓకే రెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత, అవుల భాస్కర్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,అయిమొల్ల నాగమణి, కస్తాల బేబీ,ఓరుగంటి పద్మావతి,పందిటి వెంకటలక్ష్మి, సిరుప గోవర్ధన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,డాక్టర్ అవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ రసూల్, షేక్ గయాజ్,రామనబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మితికాల గురవయ్య, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు,యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, పరిమి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి,పరిమి వెంకటేశ్వర్ల చౌదరి, శ్రీకాంత్ చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి,మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్, గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, రాచపూడి మాణిక్యాలరావు,కస్తాల బాలాజీ, శ్యామల సాంబిరెడ్డి, ఇట్టం కృష్ణ, కలికాయ నారాయణ, మల్లెల వెలుగొండయ్య,ఎలిక నారాయణ, మేడం ఆదినారాయణ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, పల్నాటి భాస్కర్ రెడ్డి, కుప్పనబోయిన వెంకటరామయ్య, తాతపూడి సురేష్, తాతపూడి నాని,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మన్నెం మాధవ, బారా షరీఫ్, ఆరిఫ్, చింతలపూడి మల్లికార్జున, సైకం ఏడుకొండలు రెడ్డి,ముద్దా బాబు, నేలపాటి చిట్టి బాబు, మేడబోయిన అటేలయ్య, మరియు కౌన్సిల్లర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గం, మండల, గ్రామస్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యుల తో పాటు పార్టీ, నాయకులు, కార్యకర్తలు భారీగా వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

పెరిగిన నిఘా....తగ్గిన నేరాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో గత కొంతకాలంగా ఆకతాయిలా ఆగడాలకు అంతులేకుండా పోయింది ఎక్కడ చూసినా గుట్టల గుట్టలగా మద్యం సేవించి వ్యసనాలకు బానిసలైన యువత చిందులు వేస్తున్న నేపథ్యంలో నూతనంగా సాధారణ బదిలీల్లో భాగంగా ఉలవపాడుకు వచ్చిన సబ్ ఇనిస్పెక్టర్ వచ్చిన నాటి నుండే ఆకతాయిలను జులాయిలుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పలు వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి వ్యసన పరులకు కేంద్రంగా కలిగిన పలు కేంద్రాలను గుర్తించి ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు పలువురికి సూచనలు సలహాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే వారు ఎంత ప్రయత్నం చేస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో మందుబాబుల చిందులు వ్యసనాలకు బానిసలైన కొందరు ఆట కట్టించడంలో మరికొంత కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఉంది ముఖ్యంగా ప్రయాణికులు మరియు ప్రజలు ఎప్పుడు రద్దీగా ఉండే కొన్ని ప్రదేశాలలో ఆకతాయిల ఆగడాలు మరింత మితిమీరిపోతున్న రోడ్లపై నానా రభస చేస్తున్న కొంత ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం లేకపోలేదు ఇప్పటికే మండలాన్ని కొంత గాడిలో పెట్టిన ప్రస్తుత పోలీస్ అధికారి కొద్ది కాలంలోనే పూర్తిగా మండలాన్ని గాడి లో పెట్టగలరని పలు రాశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అధికారిక లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

విశాలాంధ్ర - చినగంజాం : మండలంలోని ములగానివారిపాలెం నివాసి అయిన మున్నం భావన్నారాయణ రెడ్డి తండ్రి అయ్యప్ప రెడ్డి 63 బిఎన్ ఖాగ్రా క్యాంపు బీహార్‌లో బిఎస్ఎఫ్ జవాన్‌గా వెస్ట్ బెంగాల్‌లో విధులు నిర్వహిస్తు గత నెల 30వ తేదీన మృతి చెందాడు. గురువారం వారి స్వగ్రామంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో విఎస్ఎఫ్ జీడీ రామచంద్రప్ప, సిబ్బంది, తహశీల్దారు జె.ప్రభాకరరావు,వారి సిబ్బంది,విఆర్ఓ చెంచుపున్నమ్మ, పోలీసులు తదితరులు ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - అద్దంకి : నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రవీంద్ర నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో జగన్

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని ముప్పవరంలో ఎస్సీ కాలనీలో గల చర్చిలో గురువారం జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకలు జరగగా టీడీపీ అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనతరం కేక్ కటింగు చేసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందరికీ పంచారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జాన్,సంగతులు,చిన్నారులు పాల్గొన్నారు.

అన్నం సతీష్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్‌కు బాపట్ల నియోజకవర్గంలో పలువురు ప్రజలు, నాయకులు, అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం సన్నిహితులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు దృశాలువాలతో సతీష్‌ను ఘనంగా సత్కరించారు.

నూతన ఎస్ఐ అనూక్‌ను కలసిన 'మన్నం'

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన కె.అనూక్‌ను కంబాలదిన్నె టీడీపీ అధ్యక్షులు మన్నం రమణయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్, నరసింహారావు, గుత్తి కొండయ్య, చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌కి దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద తమ నేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు బారులు తీరి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాన సమక్షంలో నూతన సంవత్సర కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంసీ చైర్మన్లు ఎంపీపీలు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.